పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# రైలులో నుండి జారిపడి రామ్ కుమార్ మృతి



**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 18**

గుర్తుతెలియని రైలులో నుండి జారిపడి ప్రమాదవశాత్తు నక్కా రాంకుమార్ 54 తలమంచి కొడవలూరు రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 188 /9-7 ఎగువ మార్గంలో మృతి చెందినట్లు కావలి జీఆర్పి పోలీసులు సోమవారం తెలిపారు కాగా రామ్ కుమార్ కోవూరుపల్లి పీహెచ్సీలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్నట్లు తెలుస్తుంది మృతుడు ఒంగోలు నుండి విధుల నిమిత్తం రైలు బండిలో ప్రయాణిస్తూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్య శాలకు తరలించారు.

## యర్రావారిపాలెం మండలంలో శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి వారి

# ఆలయ పునః నిర్మాణ భూమి పూజ











**తిరుపతి /పెన్ పవర్/ ఆగస్ట్ 18**

యర్రావారిపాలెం మండలంలో వెలసిన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ భూమి పూజ కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో సుమారు 18 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు గారు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారికి పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, ఎమ్మెల్యే గారు, ఉత్సవ కమిటీ సభ్యులు. ముందుగా బాలాలయంలోని స్వామివారిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్ గారు, జిల్లా కలెక్టర్ గారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం శుభముహూర్తంలో ఆలయ ప్రాంగణంలో వేదపండితులు సాంప్రదాయ బద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ఆలయ పునః నిర్మాణనికి, నూతన పుష్కరిణి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం. కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు, టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు గారు, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్ గారు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారు ఇతర అధికారులు. తలకోన సిద్ధేశ్వరస్వామివారి ఆలయం పునర్నిర్మాణానికి భూమిపూజ చేయడం దేవుడి వరం... పూర్వ జన్మ సుకృతం. శేషాచల కొండల మధ్య ఆహ్లాదకరమైన వాతవరణంలో ఉన్న సిద్ధేశ్వరాలయం చాలా పురాతణమైంది. గొప్ప చరిత్ర కలిగిన తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం అభివృద్ధి చేయాల్సి ఉందిని చంద్రగిరి ఎమ్మెల్యే నాని గారు మా దృష్టి కి తీసుకొచ్చారనీ టీటీడీ చైర్మన్ బీహార్ నాయుడు గారు తెలిపారు. తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం సీఎం చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు గారు.......సీఎం గారి అనుమతితో ఆలయ పునః నిర్మాణానికి 18 కోట్లు రూపాయలు టీటీడీ నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరితగతిన ఆలయ పునః నిర్మాణం పూర్తవుతుందని ఆశీస్తున్నాను . ఆలయ పునః నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందని ఆశీస్తున్నాను. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని గారు మాట్లాడుతూ 15వ శతాబ్దం నాటి తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం మన భావితరాల వారికి కూడా చరిత్ర తెలిసే విధంగా చేయాలన్న ఉద్దేశంతోనే విషయం టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు గారు దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం ఆలయ పునః నిర్మాణ పై గత పాలకవర్గం సమావేశంలో సభ్యులు అందరూ ఆమోదం తెలిపిన తర్వాత తలకోన శివాలయానికి 18 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయానికి నిధులు మంజూరుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు,టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు గారు, ఈవో వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు మెంబర్ శాంతారావు గారు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు,భక్తులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారంలో

# నిర్లక్ష్యం తగదు

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు18**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను 324 జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి.విద్యాధరి,ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఇందులో మొత్తం : 324 అర్జీలు రాగా..శాఖల వారీగా అర్జీల వివరాలిలా..రెవిన్యూ మరియు సర్వేశాఖకు సంబంధించి 223, పోలీస్ శాఖ 13, పంచాయతీరాజ్ 2, విద్యాశాఖ 5, వ్యవసాయశాఖ 5, పౌరసరఫరాలశాఖ 4, డి.ఆర్.డి.ఏ.25, డ్వామా 2,వయో వృద్ధుల సంక్షేమ శాఖ 14,ఉపాధికల్పనాశాఖ 4,హార్టికల్చర్ 1,సర్వశిక్ష అభియాన్ 12, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ 2, దేవాదాయ శాఖ 3, పశుసంవర్ధక శాఖ 4, రోడ్లు మరియు భవనాల శాఖ 1,ఏపీఎస్ఆర్టీసీ 1, ఎంపీడీవో బంగారు పాల్యం 1,ఎంపీడీవో యాదమరి 1,గృహ నిర్మాణ శాఖ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్,ట్రైనీ కలెక్టర్, ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి







**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 18 :**




తిరుపతి నగరంలో పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి, ఆదేశానుసారం డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ కాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశంలో ఎలక్షన్ కమిషన్ చేస్తున్నటువంటి ఓట్ల చోరీ మరియు ఈవీఎం ట్యాంపరింగ్లా వ్యవహారంలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న శైలి స్వతంత్ర భారతదేశం యొక్క విశ్వసనీయతకు గొడ్డలి పెట్టువంటిదని, ఓటు హక్కు అనేది సామాన్యమైన వ్యక్తికి మరియు అదే విధంగా సంపన్నమైనటువంటి వ్యక్తికి ఒకే హక్కును కల్పిస్తుందని అటువంటి హక్కును భారత ఎలక్షన్ కమిషన్ కాలు రాస్తుందని దీన్ని నిరసిస్తూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి నగరం నందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ తమటం వెంకట నరసింహులు, ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మురళి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు శివశంకర్, కేకేసి జిల్లా అధ్యక్షులు బాలగురవం చిరంజీవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బాలరాజు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ఎస్ యువై జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, మురళి, జిల్లా కార్యదర్శి రాజన్,కేకేసి ప్రధాన కార్యదర్శి గురవయ్య, చిరంజీవి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, తడ మండల అధ్యక్షులు భాస్కర్, తిరుపతి సిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సి పి రాధాకృష్ణన్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపిన

# బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 18 :**







భారతీయ జనతా పార్టీ లో అంచలంచెలుగా ఎదిగి పార్టీ అభివృద్ధికీ సంస్థాగతంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసారు. దానికి ముందు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లోను, విద్యార్ధి సంఘాల్లోను, పార్లమెంటు సభ్యులుగాను, క్రియాశీలక రాజకీయాలల్లో తనదైన శైలిలో చెరగని ముద్ర నమోదు చేసుకున్నారని కోలా ఆనంద్ స్పష్టం చేశారు. నాకు మంచి మిత్రులైన రాధాకృష్ణన్, ఓబీసీ నాయకుడిగా అలుపెరగని పోరాట పటిమ అలవర్చుకోని నిజమైన ప్రజా సేవకుడిగా అందరి మన్నలు పొంది వివిధ రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసి, ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నరుగా కొనసాగున్నారు. మొట్టమొదటిసారి దక్షిణ భారతదేశం నుంచి ఓబీసీ నాయకుడిగా ఎన్డీయే కూటమి అభ్యర్థిగా భారత దేశానికి ఉప రాష్ట్రపతి పదవికీ ఏకగ్రీవంగా ఎన్నికైనందున శ్రీ సీ పి రాధాకృష్ణన్, హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మరియు జిల్లా బీజేపీ నేతలు జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీడీ బాలాజీ, డా. నరేష్, మునికృష్ణయ్య, ప్రశాంతి రాజు, ప్రసాద్ చౌదరి, స్పోక్స్ పర్సన్ గోపాల్, జీవి అమర్నాథ్, పీకే గోపి అచ్చారి, పెద్దపాలెం రవి ఆచారి, అబ్బూరి పుల్లయ్య నాయుడు, గరికిపాటి రమేష్, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ రెడ్డి, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, ఆర్ హరీష్ రెడ్డి, టి. నరేష్ తదితరులు రాధాకృష్ణన్, ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# చట్టాని ధిక్కరిస్తే నగర బహిష్కరణ తప్పదు...

రెండో పట్టణ ఎస్ఐ సుబ్రహ్మణ్యం రాజు



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 18**

తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గూడూరు డిఎస్పి గీతా కుమారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో ఇటీవల క్రైమ్ రేట్ అధికమవుతున్న కారణంగా గూడూరు రెండవ పట్టణ ఎస్సై సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో రెండవ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్ లను పోలీసులు బైండోవర్ చేసుకొని గూడూరు తహసిల్దార్ కార్యాలయం నందు హాజరు పరిచారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, రౌడీయిజం చేసిన చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించి, అనంతరం 2 లక్షల రూపాయల పూచీ కత్తుతో విడుదల చేశారు.

# ముస్లిం హక్కుల సాధనే లక్ష్యం.. సయ్యద్ ఖలీల్ అహ్మద్





**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 18**

ముస్లిం ఐక్యవేదిక అష్ట రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సోమవారం ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గూడూరు కు విచ్చేసి నియోజకవర్గ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా ఆర్ఎస్కే జీలాని భాష ,సుభహాన్లను అలాగే లీగల్ సెల్ సభ్యులుగా న్యాయవాది సర్దార్ ,గౌస్ ను ఎంపిక చేసి, సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ హక్కుల సాధనే తమ లక్ష్యమని తెలిపారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి ,ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సభ్యులకు సూచించారు.

# అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందేలా చూడాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్,ఆగస్టు 18**

అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు,మెడికల్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులకు ఫంక్షన్ వెరిఫికేషన్ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు,మెడికల్ అధికారులతో పెన్షన్ పునరుద్ధరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సదరన్ సర్టిఫికెట్ రాకపోవడంతో పెన్షన్ నిలిపివేయడం అందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆరా తీశారు.ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులకు పెన్షన్ మరియు వికలాంగుల వెరిఫికేషన్ మరియు రీఅసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.పెన్షన్ కేటగిరీ కింద రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య పెన్షన్లు మరియు వికలాంగుల పెన్షన్లను వెరిఫికేషన్ మరియు అసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేయడమైనదని, ఆదేశాల ప్రకారం ప్రత్యేక వైద్య బృందాలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ద్వారా సదరన్ క్యాంపు నిర్వహించి పెన్షన్ దారుల అర్హతను వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ద్వారా మండల స్థాయిలో ఎంపీడీవో ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా.వెంకట ప్రసాద్,డిసిహెచ్ ఎస్. డా.పద్మాంజలి,డిఆర్డిఏ పిడి శ్రీదేవి,అడిషనల్ పిడి డిఆర్డిఏ రవి,జిల్లా సర్వేలెన్స్ అధికారి అనిల్ కుమార్,ఆర్ బిఎస్ కె కోఆర్డినేటర్ డా.సి రవి,మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు,మెడికల్ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓట్లు దొంగలించి అధికారం దక్కించుకున్న వారికి పాలించే హక్కు లేదు

## ఏఐసీసీ పిలుపుతో నగరంలో కాంగ్రెస్ నేతల కొవ్వొత్తుల ర్యాలీ...










**తిరుపతి/పెన్ పవర్/ఆగస్ట్ 18**

దేశంలో దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వస్తోందని దీనికి భారత ఎన్నికల సంఘం సహకరిస్తోదని కాంగ్రెస్ పార్టీ లోకసభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఏఐసీసీ పిలుపుమేరకు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు ఆధ్వర్యంలో ఓట్ చోర్ – గద్దే ఛోడ్ నినాదాలతో నగరంలో ఆ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులు చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించి ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వ తీరుపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి డిసిసి అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడానికి ఓట్లను దొంగిలిస్తోందని మండిపడ్డారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నయని ఇక్కడ ఇక్కడ జరిగిన ఓట్లు చోరీ గురించి రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే బీజేపీ నేతలకు నిద్ర కరువైందని ఎద్దేవా చేసారు. కానీ బీహార్ లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆ పార్టీ నాయకులు అప్పుడే సంబరాలు చేసుకునే పరిస్థితి కనిపిస్తోంది అన్నారు. ఇందుకు కారణం ఇక్కడ ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదని ముందుగానే మోడీ ఓట్లు సిద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి దేశాభివృద్ధికి పాటుపడకుండా, ప్రజల మన్ననలు, మద్దతు లేకుండా అధికారంలోకి రావడానికి అడ్డదారులు తొక్కడం దారుణం అన్నారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ను తన జోబు సంస్థగా మార్చుకుని బిజెపి అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలోని మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజాతంత్ర వాదులు ఆలోచించి బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు మద్దతు ఇవ్వాలన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, కర్ణాటకలో భారీగా నకిలీ ఓట్లు నమోదయాయని వీటితోనే అధికారంలోకి రావచ్చన్న ధీమాతో మోడీ ఉన్నారని అన్నారు. దీని వెనుక ఎన్నికల కమిషన్ పాత్ర ఉందన్న రాహుల్ గాంధీ ఆరోపణల్లో వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఆధారాలు చూపాలని బెదిరింపులకు దిగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చివరికి తొలగించిన బీహార్ ఓటర్ల జాబితాను తిరిగి ఆన్లైన్లో పెట్టాలని సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ ను ఆదేశించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ కేంద్ర సంస్థలను తన జేబు సంస్థలు గా మార్చుకొని మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వానికి చర్యలకు ఒడిగడుతుందని ఆరోపించారు. ఈడి, సిబిఐ, ఎన్ఐఏ, నిఘాసంస్థ లను ప్రతిపక్ష పార్టీ నేతలపై ప్రయోగించి ప్రజల్లో వాటి నిజాయితీ పై అనుమానాలు రేకర్తించేలా వ్యవహరి స్తుందన్నారు. కేంద్రంలో బిజెపి వరుసగా విజయాలు సాధిస్తున్న వెనుక ప్రజల్లో అనేక అనుమానాలు రేకిత్తున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బీజేపీ వరుస విజయాల వెనుక ప్రతిపక్ష పార్టీల అపజయాలకు ఎలక్షన్ కమిషన్ సంపూర్ణ సహకారం ఉందన్న ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేలాల్సి ఉందని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ ప్రక్షాళనకు ప్రజా చైతన్యం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీ సెల్ కన్వీనర్ కంభంపాటి మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శులు పాలమండల శివకుమార్, కృష్ణమూర్తి, గోపీచంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, ఎస్టీ విభాగం ధనంజయ్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్, కేకేసి జిల్లా అధ్యక్షుడు దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం తిరుపతి నగర అధ్యక్షుడు సలాముల్లా తదితరులు పాల్గొన్నారు.

# తోతాపురి మామిడికి ప్రభుత్వం అందించే సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాలి -జిల్లా కలెక్టర్

**చిత్తూరు,పెన్ పవర్,ఆగస్టు 18**



తోతాపురి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే విధంగా రూ.4లను సబ్సిడీ రూపంలో మామిడి రైతులకు అందించనున్న నేపథ్యంలో ఆర్థిక సహాయం దుర్వినియోగం కాకుండా రైతులు సరి అయిన విధానంలో అందేలా మండల అగ్రికల్చర్, హార్టికల్చర్, పట్టు పరిశ్రమ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నుండి మామిడి రైతులకు అందించాల్సిన సబ్సిడీ పై మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు అందించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4 సబ్సిడీ మొత్తం త్వరలో రూ.130 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.తోతాపురి మామిడి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని తెలిపారు.జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి సబ్సిడీ జూలై నెలలో, అలాగే జూలై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతులు ఖాతాలోకి జమ చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయి బృందం (ఎమ్.ఎ.ఓ,హెచ్. ఓ.సంబంధిత అధికారులు) మామిడి డేటాపరిశీలన ఎలాంటి తప్పులు లేకుండా డేటా ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు రైతుల నుండి పెద్దఎత్తున సేకరణ జరిగింది. మొత్తం 81,455 మంది రైతుల నుండి 3,75,383 మెట్రిక్ టన్నుల మామిడి పంట మామిడి పంట సేకరించబడింది. ఇందులో %--% పల్ప్ యూనిట్ల ద్వారా 49,535 మంది రైతుల నుండి 2,30,518 మెట్రిక్ టన్నులు సేకరించబడ్డాయి. రాంపులు,మండీల ద్వారా 31,920 మంది రైతుల నుండి 1,44,865 మెట్రిక్ టన్నులు సేకరించబడ్డాయి.ఇంకా 2402 ఎంట్రీలు (11651 మెట్రిక్ టన్నులు) ఇతర ఆర్.ఎస్.కె.లు మరియు ఇతర మండలాలకు సంబంధించినవి పెండింగ్లో ఉన్నాయి. తుది ఆర్.ఎస్.కె. వారీగా మరియు మండల వారీగా హార్డ్ కాపీలను 20వ తేదీ లోపు సంబంధిత ఆర్.ఎస్.కె.ఇన్చార్జీలు మరియు మండల బృందానికి అందజేయాలి. సంతకాలుచేసిన కాపీలను 23వతేదీ లోపు సమర్పించాలి. ప్రతి షీట్పై ఆర్.ఎస్.కె ఇన్చార్జీ మరియు వీఆర్ఓ సంతకం చేయాలి తెలిపారు రైతులు ఈ క్రోప్ లో నమోదు చేసి మామిడిపండ్లు సరఫరా చేసినవారి వివరాలు రైతు ఈ క్రోప్ లో మామిడి పంట నమోదు చేసి, పల్ప్ యూనిట్లు, రాంపులకు సరఫరా చేసిన వివరాలునమోదు చేసిన పరిమాణం,సరఫరా చేసిన పరిమాణానికి సరిపోతుందా అని ధృవీకరించాలి.. మామిడి పంట ఉన్నా ఈ క్రోప్ లో నమోదు చేయని రైతులుపంట నమోదు చేయకపోయినా, మామిడి పండ్లు సరఫరా చేశారు.ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలి,పంటఉన్నదని ధృవీకరించాలి. విస్తీర్ణం మరియు పరిమాణాన్ని అంచనా వేయాలి. అన్ని వివరాలను రికార్డు చేయాలి ఇందులో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జోడి మురళీకృష్ణ,ఆర్టికల్చర్ అధికారి మధుసూదన్ రెడ్డి,మార్కెటింగ్ శాఖ అధికారి పరమేశ్వరన్, సెరికల్చర్ జెడి పద్మావతమ్మ,ఇతర అధికారులు,మండల వ్యవసాయ ఆర్టికల్చర్, సెరికల్చర్,అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 72 ఫిర్యాదులు స్వీకరణ





**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 18**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది సమస్యలపైనా ప్రత్యేక దృష్టి సారించి, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తి జవాబుదారీతనం కలిగి ఉండాలి. ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ముందుగానే ప్రాధాన్యత ఇవ్వాలి" అని ఎస్పీ హితవు పలికారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు తమ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసుకోవచ్చని, అలాంటి ఫిర్యాదులను కూడా ఈ వేదికలో స్వీకరించిన ఫిర్యాదులుగానే పరిగణించి సత్వర న్యాయం చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఆయా స్టేషన్లలో అధికారులు స్పందించని పక్షంలో సంబంధిత సిబ్బంది పై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రోజు మొత్తం 72 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రావి మనోహరచారి (శాంతిభద్రతలు), నాగభూషణం (క్రైమ్స్), డీఎస్పీ జె. వెంకటనారాయణ, ఎస్బీ సీఐ సాధిక్ అలీ, సీఐలు చిన్న గోవింద్, శేఖర్ బాబు, తిమ్మయ్య, శ్రీనివాస్, బాబీ, రాములు, శేఖర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. పిర్యాదు దారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 18**

నేడు అనగా మంగళవారం 19వ తేదీ పలమనేరు ఆర్టీసీ డిపో నందు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించబడుతుందని డిపో మేనేజర్ టి.కె.స్వామి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు డిపో పరిధిలోని ప్రయాణికులు తమకున్న ఇబ్బందులు, సమస్యలు ఇతరత్రా ఏవైనా ఉన్నా సరే మంగళవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో క్రింది ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు.కావున ప్రయాణికు లందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రవాణా సమస్యలు మా దృష్టికి తేవాలని ఈ 9959225678 ఫోన్ నంబర్కు విన్నవించు కోవాలని ఆయన అన్నారు.

# మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 18**

అక్రమ మద్యం తరలిస్తున్న కేసుల్లో పట్టుబడిన పలు వాహనాల వేలంపాటను రేపు అనగా 20వ తేదీ నిర్వహించనున్నట్లు పలమనేరు ఎక్సియిజ్ సిఐ భాగ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు..మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను పలమనేరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహించ నున్నామన్నారు. వేలంపాట ఉదయం 10:30 గంటలకు మొదలవుతుందని,ఇందులో పాల్గొనే ఉత్సాహవంతులు ముందస్తు దరావతు చెల్లించి,ఈ వేలం పాటలో పాల్గొనాలన్నారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# వికలాంగుడికి సొంత నిధుల నుంచి లక్ష రూపాయలు చెక్ పంపిణీ చేసిన కలెక్టర్

**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు18:**

యాదమరి మండలానికి చెందిన,ముస్లింవాడ గ్రామం 14 కండ్రిగలో నివసించి ఎస్ మునిరా వైఫ్ అఫ్ ఇంతియాజ్ బేగం,గత ఎనిమిది నెలల ముందు రాయి పనికి వెళ్లినప్పుడు బ్లాస్టింగ్ జరిగి ప్రమాదంలో రెండుకళ్ళు, కుడిచేయిమణికట్టు వరకుతెగిపోయిన కారణంగా ఇతను పుట్టుకతో మూగవాడు. సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆర్థిక సహాయం కొరకు జిల్లా కలెక్టర్ వినతుల అందించారు. కలెక్టర్ చలించి మానవతా దృక్పథంతో సాయంత్రం సమయంలో జిల్లా జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సొంత నిధులతో ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఇతనికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ తదితరులు పాల్గొన్నారు. ఇంతియాజ్ కు భార్య, ఇద్దరు పిల్లలు కలరని, ఇతను పుట్టుకతోనే మూగ వారని, ప్రమాదవశాత్తు రాయి పనికి వెళ్ళినప్పుడు బ్లాస్టింగ్ జరిగి ప్రమాదంలో రెండుకళ్ళు, కుడిచేయి మణికట్టు వరకు తెగిపోయిన కారణంగా 14 కండ్రిగ,ముస్లిం వాడ (గ్రామం), యాదమరి (మం) చెందిన ఇంతియాజ్ భార్య ఎస్ మునీరాకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రూ. ఒక లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు.



# వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 18**

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరిచి, తద్వారా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ 5 కోట్ల 31 లక్షల వ్యవసాయ రుణాలను శాసనసభ్యులు ఆనందబాబు,జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ మక్కెన మల్లికార్జున రావులు రైతులకు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు.ఎమ్మెల్యే ఆనందబాబు బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు సకాలంలో అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా రైతులకు విత్తనాలు,ఎరువులు పురుగుమందులు సంఘంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఎటువంటి రాయితీలు అందలేదని,ధాన్యం అమ్ముకుని నెలల తరబడి పైకం కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని ఆయన విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆనందబాబు తెలిపారు.మరో ముఖ్య అతిథి జిల్లా బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సొసైటీలలో భట్టిప్రోలు సహకార సంఘం రైతులకు అందుబాటులో ఉండి రూ 120 కోట్ల మేర లావాదేవీలు జరిపి జిల్లాలో పేరుపొందినన్నారు. ప్రస్తుతం 86 మంది





రైతులకు రూ 5 కోట్ల 31 లక్షల విలువ గలిగిన సిసి,మరియు పంట రుణాలు చె క్కులను అందించడం జరిగిందన్నారు. గతంలో నిస్వార్ధపరుడు, నిష్కలంకుడు,మాజీ ఎమ్మెల్యే మమ్మనేని వెంకటసుబ్బయ్య జి డి సి సి బ్యాంక్ చైర్మన్ గా ఉన్న సమయంలో జిల్లాలో సంఘాలను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రుణాలు పొందిన ప్రతి రైతు సకాలంలో చెల్లించి తిరిగి మరల రుణాలను పొందేందుకు అర్హత సాధించాలన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు సకాలంలో రుణాలు గాని ఎరువులు, పురుగుమందులు అందించడంలో సొసైటీ పాలకవర్గం చర్యలు చేపట్టాలని ఆయన సొసైటీ చైర్మన్ రమేష్ కు సూచించారు. సభలో సహకార సంఘం చైర్పర్సన్ పరుచూరి రమేష్,వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి లు రైతుల నుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వాకా ఆనంద శేషబాబు, తహసిల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,జిల్లా బ్యాంక్ ఎజిఎం దొ ప్పలపూడి శ్రీనివాసరావు,బ్యాంకు మేనేజర్ సంపటి అరుణ,సంఘం సీఈవో వేములపల్లి శ్రీనివాస్,సంఘ డైరెక్టర్లు,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.సభలో సంఘంలో సభ్యుడైన బొజ్జ ఏసుబాబు అనే రైతు,ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద మంజూరైన రూ 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆనంద బాబు,మక్కెన మల్లిన మల్లికార్జునరావు లు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.

## ప్రముఖ జర్నలిస్ట్ మనవడి పుట్టిన రోజు వేడుకలో విక్కుర్తి



**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 18**

నాగాయలంక మండల ప్రముఖ సీనియర్ జర్నలిస్టు లేబాక నాగేశ్వరరావు మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాగాయలంక మండలంలోని రేమాలవారిపాలెం గ్రామంలోని గృహంలో సోమవారం లేబాక నాగేశ్వరరావు కుమారుడు లేబాక పవన్, స్వరూప దంపతుల కుమారుడు స్కంద (అంజి బాబు) మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. విక్కుర్తి శ్రీనివాస్ మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని, చిన్నారి స్కందను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర,బర్మా శ్రీనివాసరావు , రేపల్లె ముసలయ్య, రేపల్లె ఈశ్వరరావు, బర్మా బుజ్జి, వి రాజా, హరికిరణ్ లతో పాటు పలువురు జర్నలిస్టులు, లేబాక నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## పేట పట్టణంలో వీవీఆర్ మోటార్స్ ను ప్రారంభించిన నియోజకవర్గ జనసేనపార్టీ యువనాయకులు మండలనేని చరణ్ తేజ





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 18:**

పట్టణంలోని కళామందిర్ సెంటర్లో ఉన్న వీవీఆర్ మోటార్స్ షోరూమ్‌ను పేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీవీఆర్ మోటార్స్ చిలకలూరిపేట పట్టణ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహన కొనుగోలుదారులకు నాణ్యమైన ఉత్పత్తులను, ఉత్తమ సేవలను అందించాలని షోరూమ్ యాజమాన్యానికి సూచించారు.ఈ ప్రారంభోత్సవంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లీగల్ కమిటీ మరియు విభిన్న ప్రతిభావంతుల విభాగం కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 18:**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా నియోజకవర్గ లీగల్ సెల్ కార్యవర్గాన్ని మరియు విభిన్న ప్రతిభావంతుల విభాగం కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీ అధ్యక్షులుగా గంజినబోయిన శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ప్రత్తిపాటి వీరయ్యలను ఎన్నుకోవడం జరిగింది. అలాగే నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షులుగా బాణవత్ శివా నాయక్,ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి చిన్న అప్పయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, ఈపూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొనడం జరిగింది.









## ఉత్తమ పురస్కారాలు అందుకున్న మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, అర్.వో. సుబ్బారావులకు శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫానీ





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 18**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, ఆర్ వో సుబ్బారావు లను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ మొహిద్దిన్, డి.ఈ.అబ్దుల్ రహీమ్, అర్ . ఐ. గిరి బాబు.మున్సిపల్ ఏఈ లు, ఆన్సరు, అల్తాఫ్, మనీ, అకౌంటెంట్స్, అవినాష్, ఆంజనేయులు, రాజేంద్ర, టిపిఎస్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు రమణారావు, సునీతతో పాటు పలువురు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి, పట్టణంలో మెరుగైన పారిశుధ్యానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కమిషనర్ శ్రీహరి బాబు చేసిన కృషికి గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రం లభించిందని వారు కొనియాడారు.అదే విధముగా పురపాలక సంఘం యొక్క మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు ల అద్దె బకాయిలు వసూళ్లు కావచ్చు, మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఆస్తి పన్ను తదితర పన్ను వసూళ్లలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు జవాబు దారి తనంతో విధులు నిర్వర్తించి. పురపాలక సంఘం యొక్క ఆదాయం పెంచడంలో అర్. వో సుబ్బారావు చేసిన కృషికి గాను ప్రశంస పత్రం అందుకున్నందుకు వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో కూడా ఇదే విధముగా పురస్కారాలు అందుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరి బాబు మాట్లాడుతూ, ఈ గుర్తింపు తన ఒక్కడిది కాదని, మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ సిబ్బంది సమష్టి కృషి ఫలితమని అన్నారు. పురస్కారాలు ఉద్యోగ బాధ్యతలు పెంచుతాయి అర్. వో. పీ.సుబ్బారావు అర్ వో సుబ్బారావు మాట్లాడుతూ ముందుగా ఇక్కడ స్వేచ్ఛగా పని చేసే అవకాశం కల్పించిన మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు గౌరవనీయులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని గారికి.చేసిన పనినీ గుర్తించి పురస్కారానికి సిఫార్స్ చేసిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు గారికి. ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. పురస్కారాలు ఉద్యోగ బాధ్యతలను మరింతగా పెంచుతాయని అన్నారు. అందరి సహకారంతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని. శుభాకాంక్షలు తెలిపిన సహచర ఉద్యోగులకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువ నాయకత్వం బలపడాలి


### నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్

### మేకావారిపాలెం పీఏసీఎస్ చైర్మన్ వంశీకృష్ణకు ఘన సన్మానం



**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 18**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువ నాయకత్వం బలపడాలి అని యువనాయకులు మండలి వెంకట్రామ్ కోరారు. సోమవారం చల్లపల్లి మండలం పాగోలు శివారు మేకావారిపాలెంలో నూతన పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ నూతన చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, సభ్యులు వక్కలగడ్డ శివరామకృష్ణ, చిటికినేని శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణను మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్రతో సహా ఇంకా అనేక పోరాటాల్లో తమవెంట నడిచిన వంశీ రాజకీయాల్లోనే కాకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తారని తెలిపారు. చిత్తశుద్ధితో సేవ చేసే వంశీలాంటి యువనాయకులు గ్రామాల్లో మరింతగా బయటకు వచ్చి గ్రామాల్లో యువనాయకత్వం పెరగాలని కోరారు. మేకావారిపాలెం పీఏసీఎస్ ను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ తోట శ్రీనివాసరావు, డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, షేక్ నబీఘోరీ, బండే రాఘవ, బుల్లా కిషోర్, పరిశే మౌళి, దాసి సీతారామరాజు, చల్లపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు నాదెళ్ల వెంకట నరసయ్య, బోలెం నాగమణి, మేకా వెంకటేశ్వరరావు, బోలెం రామారావు, బుల్లా కిషోర్, అడపా రవి, సొసైటీ సీఈఓ కోరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష



**తిరుమల/పెన్ పవర్/ఆగస్ట్ 18**

తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న నేపథ్యంలో టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలారావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు**

రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాల సమర్పణ. సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం. రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈవో ఆదేశం. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని ఆదేశం. ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని ఆదేశం. ఆలయంలో, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసులతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈవో ఆదేశం. తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం. ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజినీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, గార్డెన్ విభాగం అలంకరణలు, శ్రీవారి సేవకుల సేవలు, మీడియా %ఇ% సోషల్ మీడియాలో ప్రచారం, మే ఐ హెల్ప్ యూ సెంటర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, టీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ తరఫున రవాణా సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏఓ శ్రీ బాలాజీ, సీఈ శ్రీ సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం శ్రీ జగదీష్, ఇతర టీటీడీ, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## 'వినాయక చవితి విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి'




**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 18 :**

శ్రీకాళహస్తిలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి కోరారు. గతంలో అనుమతులు కోసం వివిధ ఆఫీసులు చుట్టూ తిరిగే వారని, కానీ ఇప్పుడు సింగల్ విండో సిస్టం ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఎమ్మెల్యే ఆదేశాలతో గాలిగోపురం వద్ద భారీ విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

# సీత రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర







**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ ఎగుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు ఆలయ పూజారులు గ్రామ పెద్దలు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అలాగే బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, సి ఎస్ పురం తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు బొబ్బూరి రమేష్, టిడిపి యువ నాయకుడు మన్నేపల్లి కార్తీక్, అట్లూరి రామకృష్ణంరాజు,పునుగుపాటి రవికుమార్, జగన్నాథం లక్ష్మీ దేవి,తోట చిన్న,పోకల మాలాద్రి, కామనబోయిన వెంకటస్వామి, కె వెంకట కొండయ్య, నాగరాజు,తోట చిన్న, రేనాటి వెంకటేశ్వర్లు, ముప్పాళ్ళ విక్రంరాజు, రామిశెట్టి మాల్యాద్రి,మానం నాగేశ్వరరావు గ్రామ పెద్దలు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల చైర్మన్‌లను ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 18**

మండలంలోని ఉప్పలపాడు, మాదాల వారి పాలెం గ్రామాల సహకార సంఘాల కు చైర్మన్ లుగా నియమితులైన ఉలువ గోపి, వై వెంకటేశ్వర రెడ్డి లను తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం నాడు వారిని కలసిన దేశం నాయకులు ముందుగా శాలువలు, పూలదండలతో సన్మానించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. సహకార సంఘాల చైర్మన్ లను కలసిన వారిలో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర తెలుగుదేశం రైతు విభాగపు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో మన్నేపల్లి కార్తీక్ నాయుడుకు సన్మానం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలం లోని పెద్ద రాజుపాలెం పంచాయతీ పరిధిలో గల ఎగువపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన సీతారామచంద్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంను ఆలయ నిర్వాహకులు భక్త జన సమూహంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మన్నేపల్లి కార్తీక్ నాయుడు ను నిర్వాహకులు శాలువాతో ఆత్మీయంగా సన్మానించి సీతారామ చంద్ర స్వామి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు.

# కొమరోలులో మీకోసం కార్యక్రమానికి నాలుగు అర్జీలు

### డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహణ.




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 18**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి నాలుగు అర్జీలు అన్యాయని కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వై వెంకటయ్య తెలిపారు. కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి సెలవులో ఉన్నందువల్ల సోమవారం డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు .ఆధార్ సీడింగ్ చేయాలని కోరుతూ ఒక అర్జీ అందిందని ,తమ పొలానికి సర్వే చేయించాలని కోరుతూ మరొక రైతు అర్జీ దాఖలు చేశారని ఆయన తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరుతూ అర్జీదారుడు మరో అర్జీ దాఖలు చేశాడని డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు. గిద్దలూరు -వినుకొండ జాతీయ రహదారి ఏర్పాటు కు సంబంధించి గతంలో రైతుల నుంచి తీసుకున్న పొలాలలో కొందరు రైతులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని, వాటిని పరిష్కరించాలని కోరుతూ హైవే నిర్మాణ సంస్థకు చెందిన అధికారులు మరో అర్జీ అందజేశారని ఆయన వివరించారు. అందిన అర్జీలను పరిశీలించి వాటి లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మీకోసం కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 18**

గిద్దలూరు పట్టణం, రాచర్ల రోడ్డు, మార్కెట్ యార్డ్ సమీపంలో కొమరోలు మండల, బొడ్డువానిపల్లె గ్రామానికి చెందిన నంద్యాల స్పెషల్ కోర్టు న్యాయమూర్తి మాదరి ఏసురత్నం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకాన్ని పర్యవేక్షించిన కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 18**

స్త్రీ శక్తి పథకాన్ని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం సోమవారం పర్యవేక్షించారు. కందుకూరు, సి ఎస్ పురం రూట్ బస్సులు ఎక్కి ప్రయాణికులతో మాట్లాడుతూ బస్సులో ప్రయాణం చేసే సమయంలో చిరునామా ఉన్న గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులను ప్రయాణికులు తమతో పాటు తెచ్చుకోవాలని, ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కండక్టర్లతో ప్రయాణికులు సహకరించాలని సూచించారు. కండక్టర్ , డ్రైవర్లతో సంభాషిస్తూ రెండు రోజులపాటు ప్రయాణికులలో అవగాహన కలిగించుట కొరకు గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలని మర్యాదపూర్వకంగా చెబుతూ జిరాక్స్, డిజిటల్ రూపంలో ఉన్న గుర్తింపు కార్డులను అనుమతించాలని, ఎటువంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ పెద్ద మస్తాన్

### అంత్యక్రియలకు 5000 ఆర్థిక సాయం



**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు 18**

తర్లుపాడు మండలం కేతగుడిపి పంచాయతీలో అనారోగ్యంతో బేతం నాగమ్మ (60) అనే దళిత మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కార్యదర్శి డి.పెద్ద మస్తాన్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుమారుడు బేతం దేవయ్య కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. . మృతరాలి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ముతురాలి కుటుంబ సభ్యులు సర్పంచ్ పెద్ద మస్తాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేత గుడికి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 18**

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వలన విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఈమేరకు వర్షాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పత్రిక ప్రకటన విడుదల చేశారు. వర్షపు వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడకూడదని, తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకూడదని తెలిపారు. ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్త వహించాలని, వర్షాకాలంలో ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచకూడదని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకకూడదని, వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా వాటి దగ్గరకు వెళ్ల కఘడదన్నారు. తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని, ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దని, విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్‌లు, టెంట్లు వేయరాదన్నారు. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడకూడదని, వర్షాకాలంలో ఇంటి లోపల వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాన్నారు. ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని, తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దని, వర్షాకాలంలో మోటార్ వాడకం తగ్గించాలని, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ 1912 లేదా ఎల్.యుమ్.సి 9440817491 నంబర్‌కి కాల్ చేయవలసినదిగా ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## అన్నదాత సుఖీభవకు ఈనెల 20 ఆఖరి గడువు

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 28**

అన్నదాత సుఖీభవ కి అర్హులైన రైతులందరికీ ఇప్పటి వరకు 5000 రూపాయలు జమకాని రైతులు ఈ నెల 20 వ తేదీ లోపల మీ గ్రామం లోని సంబంధిత రైతుసేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని మండల వ్యవసాయశాఖ అధికారి కె వి. శేషా రెడ్డి సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ సమస్యల పరిష్కరానికి ఈ నెల 20 ఆఖరి గడువు అన్నారు. ఈ అవకాశాన్ని అన్నదాత సుఖీభవ రాని మండలంలోని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## శ్రీ నారాయణస్వామి ఆదాయము 1,87,514 రూపాయలు


**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలం లోని మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి ఆదివారం ఆదాయం 1,87,514 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టిక్కెట్లు అమ్మకం ద్వారా 78,520/-లడ్డు అమ్మకం ద్వారా రూ 29,730/-అన్నదానము విరాళముల ద్వారా రూ: 41,232/-ఇతర విరాళముల ద్వారా 38,032 రూపాయిలు వచ్చినట్లు తెలిపారు అన్నదానము నకు విరాళంగా కాశీనాయన మండలం, ఉప్పులూరు గ్రామ వాస్తవ్యులు ముత్తు ముల పీరారెడ్డి ధర్మపత్ని లక్ష్మి దేవి రూ.10,116/- అందజేసినట్లు తెలిపారు.



## ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తాం

### ఎస్ఐ వెంకటేశ్వర నాయక్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఆటోలు, జీబులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు ట్రాలీలు వంటి వాహనాలను పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వెంకటేశ్వర నాయక్ అన్నారు స్థానిక బస్టాండ్ సెంటర్లో సోమవారం తనిఖీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేస్తే, ట్రాఫిక్ ను అడ్డుకుంటే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు. ప్రయాణికులు, సాధారణ ప్రజలు ఇబ్బంది పడకూడదని, అందరికీ రాకపోకలు సౌకర్యంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు గౌరవించాలన్నారు తోపుడు బండ్ల నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా కాకుండా ఖాళీగా ఉండే ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు డ్రైవర్లు, వాహనదారులు సహకరించాలని , వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.